www.kalamjyothi.com

# కలంజ్యోతి

రేపటి కోసం

శనివారం

02 మే 2025

విలేఖరులు కావలెను




కలంజ్యోతి తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తిస్థాయిలో పట్టు.. సమకాలీన రజకీయాలు, సామాజిక అంశలపై అవగాహన ఉండి.. రియగల వారికి 'కలంజ్యోతి' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9494 009 003



# సర్కార్‌కు హైకోర్టు నోటీసులు

జీవో 111ను ఎలా ఉల్లంఘిం చారంటూ ప్రశ్న

నాలుగు వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశం

2లో

## గర్జించిన యుద్ధ విమానాలు!

లక్నో: యూపీ షాజహాన్ పూర్ గంగా ఎక్స్ ప్రెస్ వేస్ వేపై వైమానిక దళ యుద్ధ విన్యాసాలు నిర్వహించారు. ఈ విన్యాసాల్లో రాఫెల్ , మిగ్, సుఖోయ్, జాగ్వార్ లాంటి యుద్ధ విమానాల ఎక్స్ ప్రెస్ వే పై నుంచి ఎగిరాయి. శుక్రవారం జరిగిన ఈ విన్యాసాలను తిలకించేందుకు పెద్ద ఎత్తున ప్రజలు, పాఠశాలల విద్యార్థులు తరలి వచ్చారు. భారత్ –పాక్ ఉద్రిక్తతల నేపథ్యంలో వైమానిక దళం తన శక్తిని ప్రదర్శించింది. విన్యాసాల నేపథ్యంలో హైవేపై రాకపోకలను మూడు గంటలపాటు నిలిపివేశారు. యుద్ధం, విపత్తు సమయాల్లో సరిహద్దులోని దగ్గరగా ఉన్న రన్ వేల నుంచి వైమానిక దళం తమ కార్యకలాపాలను నిర్వహించేలా పలు రహదారులను రూపొందించారు. గంగా ఎక్స్ ప్రెస్ వే కూడా ఇదే ఉద్దేశ్యంతో రూపొందించారు. ప్రస్తుతం ఈ రన్ వే కార్యకలాపాలను పూర్తిగా వైమానిక దళం పర్యవేక్షిస్తుంది. విన్యాసాల్లో సుఖోయ్ 30 ఎంకెఐ, మిరాజ్ 2000, మిగ్ 29, జాగ్వార్, సీ 130 జే సూపర్ హెర్క్యూలస్, ఎఎన్ 32, ఎంఐ 17వీ–5లు నిర్వహించాయి.



## సోనియా, రాహుల్‌కు కోర్టు నోటీసులు!



2లో

# వసతులు కరువు

- తూతూ మంత్రంగా సౌకర్యాలు
- అందుబాటులో లేని ప్రథమ చికిత్స కిట్లు
- జాడ లేని సంబంధ అధికారులు పర్యవేక్షణ కరువు



**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** ఉపాధి హామీ చట్టం వసతులేమి ఉపాధిగా మారింది. నిబంధనల మేరకు ఉండాల్సిన ప్రథమ చికిత్స కిట్లు, టెంట్లు, దాహం తీర్చేందుకు తాగునీటి సౌకర్యాలు కూడా కల్పించకపోవడంతోఉపాధి హామీ కూలీలు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కొంటున్నారు. భీమదేవరపల్లి మండలం ముస్తఫాపూర్ గ్రామ ఉపాధి కూలీలలు తీవ్ర ఎండల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వారి కష్టం వర్ణనాతీతంగా మారింది. సుమారుగా ఒక గ్రామంలో ఒక రోజు 10 నుండి 20 గ్రూపులు పనిబ చేస్తున్న సమయంలో తాగునీరు ఒకటి రెండు క్యాన్లు తీసుకొచ్చి మమ అనిపిస్తున్నారు. కనీసం టెంట్లు కూడా అందుబాటులో ఉండడం లేదు. దాహం తీర్చుకు నేందుకు మంచి నీటి వసతి కూడా కల్పించకపోవడం పై ఆందోళన వ్యక్తం అవుతోంది. ప్రథమ చికిత్స కిట్లు ఏర్పాటు చేయకపోవడంతో కూలీలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**సౌకర్యాల లేమి!**


మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలులో అక్రమాలు నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక సాంకేతికతను రూపొం దించింది. అంతేకాక ఇటీవలే కూలీ ధరలను కూడా పెంచింది. ఉదయం ఎనిమిది గంటలకే భానుడు భగభగమనడంతో కూలీలు తమ వెంట తెచ్చుకున్న లీటర్ వాటర్ సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరగా నీరసించి ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని, ప్రతి పది మంది సభ్యుల గ్రూపునకు ఒక టెంటు, గడ్డ పారలు, పారలు, ఇతర సామాగ్రి అందించాల్సి ఉండగా ఇవేమీ కనిపించడం లేదు. కూలీలు పనికి సంబంధించిన పనిముట్లను కూలి సొంతంగా తెచ్చుకుని పని చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రస్తుతం ఆ ఉపాధి కూలీలకు ఇబ్బందులు మాత్రం తప్పడం లేదు. ఉపాధి కూలీల వేతనాలు సుమారుగా మూడు నుంచి ఐదు వారాలు వేతనాలు అందలేదని వారు తెలిపారు. ఇకనైనా అధికారులు స్పందించి ఉపాధి హామీ కూలీలకు ఏర్పాట్లు చేసి అధికారుల పర్యవేక్షణలో ఉపాధి పనులు జరగాలని, సౌకర్యాలు ఏర్పాట్లు చేయాలని కోరుకుంటున్నారు.





## మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

**కలంజ్యోతి, నర్సాపూర్ :** అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఏనాడు కులగణన చేపట్టలేదని, బీసీల హక్కులను అణిచివేయడం కాంగ్రెస్ ప్రభుత్వం పని అని బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు మల్లేశంగౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో మోదీ ప్రభుత్వం వచ్చిన తర్వాత క్యాబినెట్ లో కులగణన, జనగణన ఆమోదం చేసినం దుకు ప్రధానికి దేశ ప్రజలు ఎప్పుడు ఋణపడి ఉంటారని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. రాబోయే 2028లో తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ అధికారం చేపట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రమేష్ గౌడ్, నారాయణరెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి, సంఘసాని రాజు, రాముడునాయక్, నాగేష్ గౌడ్, దిగంబర్ రాజేష్, నర్సాపూర్ మండల అధ్యక్షులు బాలరాజ్, మహేందర్, పోతురాజు అనిల్, మల్లేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి

**కలంజ్యోతి, నాగర్ కర్నూల్ :** నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మానవత్వం చాటుకున్నారు. ఆపదలో ఉన్నసాటి మనిషికి సహాయం చేయడం ఎంతో సంతోషాన్ని ఇస్తుందన్నారు. బిజినాపల్లి మండలంలోని వెలుగొండ గ్రామానికి చెందిన దిడ్డి రామచంద్రయ్య 2020లో కరెంటు షాక్ గురై మరణించారు. దాదాపు ఐదేళ్లుగా విద్యుత్ అధికారుల ద్వారా అందాల్సిన సహాయం రూ.5 లక్షల ఆగిపోయింది. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి శాయినిపల్లి మాజీ సర్పంచ్ అవంతి శంకర్ గత మూడు నెల క్రితం తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కూచుకుళ్ల సంబంధిత అధికారులకు ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఇప్పటికీ చాలా ఆలస్యమైందని బాధిత కుటుంబం ఆందోళన పడుతున్నారని మండిపడ్డారు. దీంతో ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులు దిడ్డి రావులమ్మకి రూ.5లక్షల చెక్కును సంబంధిత విద్యుత్ అధికారుల సమక్షంలో అందజేశారు. దీంతో బాధిత కుటుంబ సభ్యుల తరఫున మాజీ సర్పంచ్ అవంతి శంకర్ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

## సోనియా, రాహుల్‌కు నోటీసులు!




**కలంజ్యోతి, న్యూ ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు శుక్రవారం నోటీసులు జారీ చేసింది. కాగా, ఏప్రిల్ 25న నోటీసులిచ్చేందుకు కోర్టు నిరాకరించింది. నిందితుల తరఫున వాదనలు వినకుండా నోటీసు జారీ చేయలేమని పేర్కొంది. దీంతో ఈడీ అదనపు పత్రాలతో కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. దీంతో పూర్తివివరాలను పరిశీలించిన న్యాయమూర్తి విశాల్ గగోనే నోటీసులు జారీ చేశారు. ఈ కేసులో సోనియా, రాహుల్ తోపాటు నిందితులుగా సామ్ పిట్రోడా, సుమాన్ దూబే సహా అనేకమంది కాంగ్రెస్ నేతల పేర్లు చార్జ్‌షీట్ లో ఉన్నాయి. గతంలోనే ఈడీ రూ. 661 కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది. రూ. 50 లక్షలకు కొనుగోలు చేసిన ఆస్తులను రూ. 5000వేల కోట్లకు అమ్ముకున్నారనే ఆరోపణలున్నదే నేషనల్ హెరాల్డ్ కేసు.

కలంజ్యోతి

3

శనివారం 03.05.2025 General News


# సర్కార్‌కు హైకోర్టు నోటీసులు



**కలంజ్యోతి, హైదరాబాద్ :** ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వద్ద జీవో 111 ఉల్లంఘనలపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు జారీ చేసింది. పర్యావరణ పరిరక్షణ చట్టాన్ని అమలు చేయడంలో రాష్ట్రం ఎలా విఫలమైందని ప్రశ్నించింది. 4 వారాల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ జలాశయాల చుట్టూ అక్రమ నిర్మాణాలపై మొయినాబాద్ మండలం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన మందడి మాధవ రెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. 1996 నాటి ప్రభుత్వ ఉత్తర్వు జీవో 111 కింద రక్షించిన ప్రాంతాలలో అనధికార నిర్మాణాలను అరికట్టడంలో సంబంధిత విభాగాలు చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దాంతో ఈ పిల్‌పై తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి సుజోయ్ పాల్, న్యాయమూర్తి రేణుక యారాతో కూడిన ధర్మాసనం విచారణ జరిపింది. నాలుగు వారాల్లోగా తమ స్పందనలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, కొంతమంది ప్రైవేట్ వ్యక్తులను ఆదేశించింది.

**ప్రైవేట్ ప్రతివాదులకు నోటీసులు..**

ప్రధాన కార్యదర్శి, నీటిపారుదల సీఏడీ శాఖ, ఎంఏయూడీ శాఖ ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర కాలుష్య నియంత్రణ బోర్డు, హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్ బీ, హెచ్ఎండీఏ, జీహెచ్ఎంసీ, అనేక ఇతర అధికారులకు ధర్మాసనం నోటీసులు జారీ చేసింది. ప్రైవేట్ ప్రతివాదులకు కూడా నోటీసులు అందాయి. అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన ప్రాంతాలు జంట జలాశయాల పరివాహక ప్రాంతాల నుంచి 10 కి.మీ. పరిధిలోకి వస్తాయి. ఇవి హైదరాబాద్ నీటి సరఫరా, పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని కోర్టు పేర్కొంది.


**హైదరాబాద్‌లో నీటి కొరత..**

జీవ సంరక్షణ జోన్‌లో అక్రమ నిర్మాణాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. పర్యావరణ (రక్షణ) చట్టం, 1986, జల (కాలుష్య నివారణ, నియంత్రణ) చట్టం, 1974 జాతీయ హరిత ట్రిబ్యునల్, భారత సుప్రీంకోర్టు న్యాయపరమైన తీర్పులను ఉల్లంఘించారంటూ మాధవ రెడ్డి తన పిటిషన్‌లో వాదించారు. నియంత్రణ లేని నిర్మాణాలు సహజ నీటి మార్గాలను అడ్డుకుంటున్నాయని, తద్వారా ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లలోకి ప్రవాహానికి అంతరాయం ఏర్పడుతున్నదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దాని వల్ల నీటి మట్టాలు తగ్గడం, నీటి నాణ్యత క్షీణించడమే కాకుండా హైదరాబాద్‌లో నీటి కొరత మరింత తీవ్రమవుతుందని చెప్పారు. జలాశయాల నుంచి బలవంతంగా విడుదల చేస్తున్న వరద హైదరాబాద్‌లో పట్టణాలు మునిగేందుకు దారితీస్తుందని వివరించారు. జీవో 111ని అమలు చేయాలని, జీవోకు అనుబంధంగా జాబితా చేయబడిన రక్షిత గ్రామాల్లో అన్ని నిర్మాణ కార్యకలాపాలను నిషేధించేలా రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని మాధవ రెడ్డి కోర్టును కోరారు.

# పబ్‌జీతో పక్షవాతం

- ఆస్పత్రిలో చేరిన యువకుడు
- రోజులో 12 గంటలు పబ్‌జీ ఆడిన యువకుడు

**కలంజ్యోతి, న్యూఢిల్లీ :** ఒక యువకుడు రోజులో 12 గంటలపాటు మొబైల్ ఫోన్‌లో వీడియో గేమ్స్ ఆడాడు. ఒంటరిగా గదికే పరిమితమైన అతడు పబ్‌జీగేమ్‌కు బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో అనారోగ్యానికి గురయ్యాడు. పాక్షిక పక్షవాతం రావడంతో ఆసుపత్రి పాలయ్యాడు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ సంఘటన జరిగింది. నడవలేక, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది పడుతున్న బాలుడ్ని ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసుకువచ్చారు. కాగా, మొబైల్ గేమ్స్‌కు బానిసైన ఆ యువకుడు స్కూల్‌కు వెళ్లకుండా ఏడాదిగా ఒంటరిగా రూమ్‌లో ఉంటున్నాడని డాక్టర్లు తెలుసుకున్నారు. రోజులో 12 గంటలపాటు అతడు పబ్‌జీ ఆడుతున్నట్లు తెలిసి షాక్ అయ్యారు. పాక్షికంగా పక్షవాతం వచ్చిన ఆ బాలుడికి అధునాతన నావిగేషన్ టెక్నాలజీతో స్పైన్‌కు సర్జరీ చేసినట్లు తెలిపారు. శస్త్రచికిత్స విజయవంతమైందని, రోగి బాగా స్పందించాడని డాక్టర్లు వెల్లడించారు. మరో వైపు మితిమీరిన మొబైల్ గేమింగ్ వల్ల కైఫోస్కోలియోటిక్ వెన్నెముక వైకల్యానికి ఆ బాలుడు గురయ్యాడని ఇండియన్ స్పైనల్ ఇంజూరీస్ సెంటర్ (ఐఎస్ఐసీ) తెలిపింది. వెన్నెముక వైకల్యంతోపాటు మానసిక, సామాజిక ప్రభావం వంటి పలు సవాళ్లతో కూడిన కేసుగా పేర్కొంది.





# రాహుల్ కృషితోనే బీసీలకు రిజర్వేషన్లు

**డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు**

**కలంజ్యోతి, నిర్మల్ :** భారత్ జోడో పేరిట రాహుల్ గాంధీ చేసిన పాదయాత్ర ఫలితంగానే బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందని డీసీసీ అధ్యక్షుడు శ్రీహరిరావు అన్నారు. ఇందుకు బీసీలు ఎంతో సంతోషం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు 'భారత్ జోడో' పేరిట చేసిన యాత్రలో ఎందరో ప్రజలను ఆయన కలుసుకున్నారన్నారు. ఈ యాత్రలో రాహుల్ ను కలిసిన పలువురు బీసీలకు రిజర్వేషన్లను కల్పించాలని కోరారన్నారు. ఈ మేరకు రాహుల్ ఇచ్చిన హామీ ఫలితంగానే బీజేపీ ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. ఎన్నికలకు ముందు సాక్షాత్తు హోమ్ మంత్రి అమిత్ షా రిజర్వేషన్లు సాధ్యం కావని ప్రకటించి ఇపుడు ప్రకటించటం ఇందుకు నిదర్శనమన్నారు. కాగా, రాష్ట్రంలో అధికారం చేపట్టిన రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని తీర్మానం చేస్తూ ఆమోదం కోసం కేంద్రానికి పంపించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారం చేపట్టిన రాష్ట్రాల్లో కూడా బీసీలకు రిజర్వేషన్లు కల్పించేలా చర్యలు తీసుకోవటం జరుగుతుందని స్పష్టం చేశారు. అనంతరం రాహుల్, రేవంత్ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్, మార్కెట్ కమిటీ చైర్మన్ సోమభీమ్ రెడ్డి, సాద సుదర్శన్, ఎంబడి రాజేశ్వర్, నాందేడపు చిన్ను, గాజుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కలంజ్యోతి, భీమదేవరపల్లి :** మండలంలోని ముల్కనూర్ జెడ్పీ హైస్కూల్ 1986-87 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఏళ్ల తరబడి ఎదురుచూసిన అపూర్వ సమ్మేళనాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించారు. సుమారు 40 సంవత్సరాల తర్వాత, స్కూల్ స్నేహితులు ఒకే వేదికపై కలుసుకుని పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి సుంచు ఐలయ్య మాట్లాడుతూ, ఈ సమ్మేళనం తమ బాల్యాన్ని గుర్తుచేసిందని తెలిపారు. ఒకరికొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. రోజంతా ఉత్సాహంగా, ఉల్లాసంగా గడిపారు. రాబోయే రోజుల్లో ఆరోగ్యం గురించి మెలకువలు పాటించాలని గుర్తు చేసుకున్నారు. అందరూ కలిసి సహపంక్తి భోజనం చేశారు. మృతి చెందిన గురువులను, తోటి మిత్రులను తలుచుకొని వారికి నివాళులర్పించారు. కార్యక్రమంలో చొల్లేటి సదాలక్ష్మి, మారేపల్లి అనిత రాణి, అలిగిరెడ్డి సదాశివరెడ్డి, గుడికందుల ప్రభాకర్, గిరబోయిన కొమురయ్య, చిదురాల శ్రీనివాస్, గంజి రాజమౌళి, మాడుగుల శ్రీనివాస్, అరకాల విక్రమ్ కుమార్ లతో పాటు 60 మంది పాల్గొన్నారు.



## అక్కడికక్కడే పరిష్కారం కోసమే 'ఆన్‌వీల్స్'

### ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

**కలంజ్యోతి, ఇల్లంతకుంట:** ప్రజా సమస్యల కోసం ప్రత్యేకంగా ఆన్ వీల్స్ పేరిట యాప్ ను రూపొందించినట్టు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ వెల్లడించారు. నియోజకవర్గంలో ఏమైనా సమస్యలు ఉంటే యాప్ ద్వారా తన దృష్టికి తీసుకు రావచ్చని తెలిపారు. ఈ క్రమంలోమండలంలోని అనంతారం గ్రామంలో నమోదైన ఫిర్యాదులను ఎమ్మెల్యే పరిష్కరించారు. అనంతరం సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో కలిసి వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీపీలు రమణారెడ్డి, ఐలయ్య యాదవ్, పసుల వెంకటి, మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ప్రసాద్, డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మహిళలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సంపులో పడి బాలుడు మృతి

**కలంజ్యోతి, భీమదేవరపల్లి:** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కొత్తపల్లి సాయినగర్‌లో శుక్రవారం విషాదకర ఘటన చోటు చేసుకున్నది.



గ్రామానికి చెందిన కూన రాకేష్, రవళి దంపతుల కుమారుడు ఆర్యన్ (11 నెలలు) నీటి సంపులో పడి ప్రాణాలు కోల్పోయాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు ఆర్యన్ ఇంటి వద్ద ఆడుకుంటుండగా పక్కనే ఉన్న నీటి సంపులో పడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించే సమయానికి బాలుడు అప్పటికే మృతి చెందినట్టు గుర్తించారు. బాలుడి మృతితో సాయినగర్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. ఘటనపై స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.

## నెలాఖరు వరకు జిల్లాలో పోలీసు యాక్ట్

### ఎస్పీ జానకీషర్మిల



**కలంజ్యోతి, నిర్మల్ :** నిర్మల్ జిల్లాలో శాంతి భద్రతల దృష్ట్యా జిల్లా అంతటా 30 పోలీస్ ఆక్ట్ 1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. పోలీసు యాక్ట్ అమలులో ఉన్న నేపథ్యంలో జిల్లాలో సబ్ డివిజనల్ పోలీస్ అ ధికారి, పోలీస్ ఉన్నత అధికారుల నుంచి అనుమతి లేకుండా ఎటువంటి పబ్లిక్ మీటింగులు, ఊరేగింపులు, ధర్నాలు జరుపరాదన్నారు. నిషేధిత ఆయుధాలు, ప్రేలుడు పదార్థాలు వాడరాదన్నారు. ప్రజలకు ఇబ్బంది, చిరాకు కలిగించేందుకు దారితీసే పబ్లిక్ మీటింగ్ లను, ప్రజలు గుమిగూడటం నిషేధమన్నారు.

# బాలికల భవిష్యత్‌కు బాలశక్తి

### కలెక్టర్ అభిలాష అభినవ్




**కలంజ్యోతి, నిర్మల్:** బాలికల భవిష్యత్ కోసం నిర్మల్ జిల్లాలో ప్రతిష్టాత్మకంగా బాలశక్తి కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ అభిలాష అభినవ్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఎంసీఆర్ హెచ్ఆర్డీ సంస్థలో రాష్ట్రంలోని 33 జిల్లాల విద్యాశాఖ అధికారులు, రీజినల్ డైరెక్టర్లకు నిర్వహిస్తున్న మూడు రోజుల శిక్షణలో ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా రాష్ట్ర పాఠశాల, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణ ఆహ్వానం మేరకు శుక్రవారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ బాలికల కోసం నిర్మల్ జిల్లాలోని 57 వసతిగృహ పాఠశాలలలో అమలవుతున్న 'బాలశక్తి' కార్యక్రమంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నిర్మల్ జిల్లాలో విజయవంతంగా అమలవుతున్న బాలశక్తి కార్యక్రమంలోని నాలుగు కీలక అంశాలైన హెల్త్ అండ్ వెల్నెస్, ఫైనాన్షియల్ లిటరసీ, స్కిల్ డెవలప్‌మెంట్, ఎక్స్పోజర్ విజిట్స్ పై విస్తృతంగా వివరించారు. బాలశక్తి కార్యక్రమంలో ఆరోగ్యం, వెల్నెస్, ఆర్థిక అవగాహన, నైపుణ్య అభివృద్ధి, సామాజిక సంస్థల సందర్శనలపై కేంద్రంగా పనిచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో ఎంసీఆర్ హెచ్ఆర్డీ డైరెక్టర్ రమేష్, జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనరసమ్మ, జిల్లాల విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఎమ్మెల్యే దొంతి అభినందన

**కలంజ్యోతి, నర్సంపేట :** ఇటీవలే విడుదల అయిన పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన దుగ్గొండిలోని శ్రీ ఆదర్శవాణి విద్యార్థులను శుక్రవారం నర్సంపేట ఎమ్మెల్యే అభినందించి సత్కరించారు. పదో తరగతిలో 600కు కొత్త కార్తీక్ 563 మార్కులు సాధించి డివిజన్ టాపర్ గా నిలిచారు. బూర సాత్విక్ 558, మూల అవినాష్ 557 మార్కులు సాధించగా.. వారిని పూలబొకే తో అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాలలో ముందు ఉండాలని విద్యార్థులను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శ్రీ ఆదర్శవాణి విద్యా సంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ.. ఐదేళ్లుగా 100 శాతం ఉత్తీర్ణత సాధించిందని తెలిపారు. తమ విద్యార్థి నర్సంపేట డివిజన్ టాపర్ ఆ నిలవడం సంతోషంగా ఉన్నదన్నారు. 62 మంది విద్యార్థులకు 30 మంది విద్యార్థులు 500 లకు పైగా మార్కులు సాధించి రికార్డు సృష్టించామన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ కవిత బిక్షపతి, మణికంఠ, శశిధర చారి, ప్రిన్సిపల్స్ స్రవంతి, సుధాకర్, స్వప్న చారి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




## టాపర్స్ ను సన్మానించిన జిల్లా విద్యాధికారి



**కలంజ్యోతి, మల్యాల :** మండలంలోని నూకపల్లి మోడల్ స్కూల్ విద్యార్థి వై.శివప్రియ 579, కేజీబీవీ స్కూల్ విద్యార్థి పి. అలేఖ్య 573 ఉత్తమ మార్కులు సాధించి మండల్ టాపర్స్ గా నిలిచారు. ఈ సందర్భంగా వారిని జిల్లా విద్యాధికారి రాము శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమం లో స్టేట్ కో ఆర్డినేటర్ డా.శిరీష, అనుపమ, ఉపాధ్యాయులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.